ఈనాడు
epaper.eenadu.net

# సౌత్ జోన్ బాక్సింగ్ పోటీలకు ఎంపిక

**ఇబ్రహీంపట్నం(గ్రామీణం), న్యూస్‌టుడే:** కేతనకొండ ఆర్కే ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం జేఎన్టీయూ కాకినాడ యూనివర్సిటీ అంతర కళాశాలల బాక్సింగ్ జట్టు ఎంపికలను నిర్వహించారు. పోటీల్లో యూనివర్సిటీ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో సౌత్ జోన్ పోటీలకు ప్రతినిధ్యం వహించేందుకు ఐదుగురు విద్యార్థులు, నలుగురు విద్యార్థినులు అర్హత సాధించారు. ఎంపిక పోటీలను ఆర్కే కళాశాల కార్యదర్శి మహేంద్రనాథ్, ప్రిన్సిపల్ రామకృష్ణయ్య, యూనివర్సిటీ క్రీడా కార్యదర్శి శ్యాంకుమార్‌లు ప్రారంభించారు. పోటీల ఎంపికను క్రీడా అధ్యాపకులు సౌరయ్య, మురళీనాథ్, బాక్సింగ్ కోచ్ పునీత్ కుమార్ తదితరులు పర్యవేక్షించారు.



పోటీలను ప్రారంభిస్తున్న ఆర్కే కళాశాల కార్యదర్శి మహేంద్రనాథ్, ప్రిన్సిపల్ రామకృష్ణయ్య తదితరులు

Date : 27/11/2024 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI NTR ) PageNo :